"మధురమైన పిల్లలూ - మీ నడవడిక చాలా-చాలా మధురముగా, రాయల్‌గా ఉండాలి, క్రోధమనే భూతము అస్సలు ఉండకూడదు"

ప్రశ్నః- 21 జన్మల ప్రారబ్ధాన్ని పొందేందుకు పిల్లలు ఏ విషయము పట్ల తప్పకుండా అటెన్షన్ పెట్టాలి?

జవాబుః- ఈ ప్రపంచములో ఉంటూ, అన్నీ చేస్తూ, బుద్ధి యోగము ఒక్క సత్యమైన ప్రియునితో ఉండాలి. తండ్రి గౌరవము పోగొట్టే విధముగా ఎలాంటి చెడు అలవాట్లు ఉండకూడదు. ఇంటిలో ఉంటూ కూడా ఎంత ప్రేమగా ఉండండి అంటే, వీరిలో చాలా మంచి దైవీ గుణాలు ఉన్నాయని ఇతరులకు అనిపించాలి.

పాటఃమేలుకోండి ప్రేయసులారా మేలుకోండి...

ధారణ కొరకు ముఖ్య సారముఃమ

1. మనం రాయల్ తండ్రి పిల్లలము కనుక మన నడవడికను చాలా రాయల్‌గా ఉంచుకోవాలి. గట్టిగా మాట్లాడకూడదు. చాలా మధురముగా అవ్వాలి.
2. ఎప్పుడూ కూడా తండ్రిపై గాని, పరస్పరములో గాని అలగకూడదు. అలిగి చదువును ఎప్పుడూ వదలకూడదు. చెడు అలవాట్లు ఏవైతే ఉన్నాయో, వాటిని వదిలేయాలి.

వరదానముఃఫుల్ స్టాప్ ద్వారా శ్రేష్ఠ స్థితి రూపీ మెడల్ ను ప్రాప్తి చేసుకునే మహావీర్ భవ

ఈ అనాది డ్రామాలో ఆత్మిక సైన్యము యొక్క సేనాధిపతులకు ఏ మెడల్‌నూ ఇవ్వరు కానీ డ్రామానుసారముగా వారికి శ్రేష్ఠ స్థితి రూపీ మెడల్ స్వతహాగా ప్రాప్తిస్తుంది. ఎవరైతే ప్రతి ఆత్మ యొక్క పాత్రను సాక్షీగా చూస్తూ సహజముగా ఫుల్ స్టాప్ చిహ్నాన్ని పెడతారో, వారికే ఈ మెడల్ ప్రాప్తిస్తుంది. ఇటువంటి ఆత్మల పునాది అనుభవం ఆధారముగా ఉంటుంది, అందుకే ఎటువంటి సమస్య అనే గోడ వారిని ఆపు చేయలేదు.

స్లోగన్ఃప్రతి పరిస్థితి అనే పర్వతాన్ని దాటి తమ గమ్యాన్ని ప్రాప్తి చేసుకునే ఎగిరే పక్షిగా అవ్వండి.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

<u>బ్రహ్మాబాబా సమానముగా సంపన్న మరియు సంపూర్ణ స్థితిని అనుభవము చేయండి</u>

ఇతరులు చెప్పే విషయాలను స్వీకరించటము మరియు గౌరవించటము, ఎప్పుడైతే ఈ రెండు విషయాలు వస్తాయో అప్పుడిక సంపూర్ణత మరియు సఫలత, రెండూ సమీపముగా వస్తాయి ఎందుకంటే ఇతరులకు గౌరవాన్ని ఇవ్వటమే భవిష్య అధికారాన్ని తీసుకోవటము.

"మధురమైన పిల్లలూ - నేను పిల్లలైన మీ కోసం అరచేతిలో స్వర్గాన్ని తీసుకువచ్చాను, మీరు నన్ను స్మృతి చేసినట్లయితే స్వర్గ రాజ్యాధికారము లభిస్తుంది"

ప్రశ్న:- అనంతమైన సంతోషము ఏ పిల్లలకు నిరంతరం ఉండగలదు?

జవాబు:- ఎవరైతే అనంతమైన సన్యాసము చేశారో, ఇతర సాంగత్యాలను వదలి ఒక్కరితోనే సాంగత్యాన్ని జోడించారో, వారే నిరంతరం సంతోషముగా ఉండగలరు. 2. ఎవరైతే ఫాలో ఫాదర్ చేస్తారో, ఎవరికైతే సేవ పట్ల అభిరుచి ఉంటుందో, వారి సంతోషము ఎప్పుడు మాయమవ్వదు.

పాట:- ఆకాశ సింహాసనాన్ని వదిలి రా...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఎవరైతే మంచి రీతిలో శ్రీమతముపై నడుస్తారో, వారిని ఫాలో చేయాలి. అనంతమైన సంతోషములో ఉండేందుకు తమ సమానముగా తయారుచేసే సేవను చేయాలి.
2. ప్రీతి బుద్ధి కలవారిగా అయ్యి ఇతర సాంగత్యాలను వదిలి ఒక్క తండ్రితో జోడించాలి. డబల్ అహింసకులుగా అయి సైలెన్స్‌లో కూర్చుని తమ రాజ్యాన్ని స్థాపన చేసుకోవాలి.

వరదానము:- త్యాగము మరియు తపస్య ద్వారా సేవలో సఫలతను ప్రాప్తి చేసుకునే సత్యమైన సేవాధారి భవ

సేవలో సఫలతకు ముఖ్యమైన సాధనము త్యాగము మరియు తపస్య. త్యాగము అనగా మనసా సంకల్పాల ద్వారా కూడా త్యాగము. ఏదైనా పరిస్థితి కారణముగా, మర్యాదల కారణముగా, తప్పదన్నట్లుగా త్యాగము చేయడమనేది త్యాగము కాదు, కానీ జ్ఞాన స్వరూపముతో సంకల్పములో కూడా త్యాగిగా అవ్వండి. తపస్వీ అనగా సదా తండ్రి ప్రేమలో లవలీనులై, జ్ఞానము, ప్రేమ, ఆనందము, సుఖము మరియు శాంతి సాగరములో ఇమిడి ఉండటము. ఇటువంటి త్యాగీలు మరియు తపస్వీలే సేవలో సఫలతను ప్రాప్తి చేసుకునే సత్యమైన సేవాధారులు.

స్లోగన్:- మీ తపస్య ద్వారా శాంతి వైబ్రేషన్లను వ్యాపింపజేయడమే విశ్వ సేవాధారులుగా అవ్వడము.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

<u>బ్రహ్మాబాబా సమానముగా సంపన్న మరియు సంపూర్ణ స్థితిని అనుభవము చేయండి</u>

సంపూర్ణ ఆత్మలైన మీ అంతిమ వాహనము – కర్మబంధన ముక్త, కర్మాతీత స్థితి. ఇటువంటి స్థితిని తయారుచేసుకునేందుకు బ్రహ్మాబాబా సమానముగా సర్వ హద్దులపై విజయాన్ని ప్రాప్తి చేసుకునే విజయీ రత్నాలుగా అవ్వండి, అప్పుడు అంతిమ కర్మాతీత స్వరూపము యొక్క అనుభవీలుగా అవుతారు. అనేక రకాల హద్దులు అనగా అనేక రకాల నావి, నావి అనేవి. నేను మరియు నాది, నీవు మరియు నీది, ఎప్పుడైతే ఈ నాలుగు పదాలు ఒక్క 'బాబా' అనే పదములో ఇమిడిపోతాయో, అప్పుడు సంపూర్ణత సమీపముగా వస్తుంది.

18-11-26 ప్రాతఃమురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మీరు మనసా-వాచా-కర్మణా ఏక్యురేట్‌గా తయారవ్వాలి, ఎందుకంటే మీరు దేవతల కంటే ఉన్నతమైన బ్రాహ్మణులు, పిలక వంటి వారు"

ప్రశ్న:- పిల్లలు కూడా కష్టం మీద అర్థం చేసుకోగలిగే అన్నింటికంటే గుప్తమైన మరియు సూక్ష్మమైన విషయమేమిటి?

జవాబు:- శివబాబాకు మరియు బ్రహ్మాబాబాకు మధ్యన ఉన్న భేదాన్ని అర్థం చేసుకోవడమనేది అన్నింటికంటే గుప్తమైన మరియు సూక్ష్మమైన విషయము. ఇందులో కొంతమంది పిల్లలు తికమకపడతారు. ఈ రహస్యాన్ని స్వయంగా తండ్రి ఏమని అర్థం చేయిస్తున్నారంటే – నేను ఉదయముదయమే ఈ తనువు ద్వారా పిల్లలైన మిమ్మల్ని చదివిస్తాను, అంతేకానీ నేను రోజంతా ఇతని పై స్వారీ చేస్తానని కాదు.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. మేము బ్రాహ్మణులము అని సదా ఈ స్మృతిలోనే ఉండాలి. బ్రాహ్మణులైన మనల్నే భగవంతుడు చదివిస్తున్నారు. మనం ఇప్పుడు బ్రాహ్మణుల నుండి దేవతలుగా అవుతున్నాము.
2. జ్ఞాన రత్నాలతో తమ జోలిని నింపుకుని దానము చేయాలి. ఈ కలియుగీ పతిత ప్రపంచము యొక్క తీరాన్ని వదిలేయాలి. మాయా తుఫానులకు భయపడకూడదు.

వరదానము:- జన్మ సిద్ధ అధికారము యొక్క నషా ద్వారా లక్ష్యాన్ని మరియు లక్షణాలను సమానముగా చేసుకునే శ్రేష్ఠ భాగ్యశాలి భవ

ఎలాగైతే లౌకిక జన్మలో స్థూల సంపద జన్మ సిద్ధ అధికారముగా ఉంటుందో, అలా బ్రాహ్మణ జన్మలో దివ్య గుణాలు రూపీ సంపద, ఈశ్వరీయ సుఖము మరియు శక్తి జన్మ సిద్ధ అధికారము. జన్మ సిద్ధ అధికారము యొక్క నషా న్యాచురల్ రూపములో ఉన్నట్లయితే కృషి చేయాల్సిన అవసరముండదు. ఈ నషాలో ఉన్నట్లయితే లక్ష్యము మరియు లక్షణాలు సమానమైపోతాయి. స్వయాన్ని – నేను ఎవరిని, ఎలా ఉన్నాను, ఏ శ్రేష్ఠమైన తండ్రికి మరియు పరివారానికి చెంది ఉన్నాను అని తెలుసుకుని, స్వీకరించి శ్రేష్ఠ భాగ్యశాలిగా అవ్వండి.

స్లోగన్:- ప్రతి కర్మను స్వస్థితిలో స్థితులై చేసినట్లయితే సహజముగానే సఫలతా సితారలుగా అవుతారు.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

<u>బ్రహ్మాబాబా సమానముగా సంపన్న మరియు సంపూర్ణ స్థితిని అనుభవము చేయండి</u>

ఒక్క సెకండులో శబ్దములోకి రండి మరియు ఒక్క సెకండులో శబ్దము నుండి అతీతమైపోండి, ఇప్పుడిప్పుడే శబ్దములోకి రండి, ఇప్పుడిప్పుడే శబ్దము నుండి అతీతమైపోండి... ఎప్పుడైతే ఈ అభ్యాసము సరళముగా మరియు సహజముగా అవుతుందో, అప్పుడు సంపూర్ణత సమీపముగా ఉంది అని భావించండి. ఇప్పుడు మీ ప్రతి కర్మేంద్రియము "జీ హాజూర్, జీ హాజిర్ (చిత్తం ప్రభు, హాజరై ఉన్నాను ప్రభు)" అని అంటూ నడవాలి. ఇలా ఎప్పుడైతే రాజ్య అధికారులైన మీ ఈ కర్మేంద్రియాలు స్వాగతము చేస్తాయో అనగా సలామ్ చేస్తాయో, అప్పుడు సంపన్నముగా మరియు సంపూర్ణముగా, కర్మాతీతులుగా అవ్వగలరు.

19-11-26 ప్రాతఃమురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - లోపల-బయట స్వచ్ఛముగా అవ్వండి, ఎటువంటి చెడు అలవాటు ఇప్పుడు మీలో ఉండకూడదు"

ప్రశ్న:- బ్రాహ్మణ పిల్లలు తండ్రి నుండి పూర్తి వారసత్వాన్ని తీసుకునేందుకు ఏయే ధారణల పట్ల అటెన్షన్ పెట్టాలి?

జవాబు:- 1. ఈ జన్మలో తండ్రికి చెందినవారిగా అయిన తర్వాత, వంద రెట్లు శిక్షలు అనుభవించే విధముగా ఏ పాప కర్మలు జరగకూడదు. 2. తండ్రి అతి మధురమైనవారు, వారు మిమ్మల్ని తమ సమానముగా మధురముగా తయారుచేస్తున్నారు, అందుకే నోటి ద్వారా ఇతరులకు దుఃఖము కలిగించే ఎటువంటి చేదు మాటలు వెలువడకూడదు. 3. దుఃఖహర్త-సుఖకర్తకు పిల్లలుగా అయ్యి అందరి దుఃఖాలను హరించాలి. మనసా-వాచా-కర్మణా సుఖము ఇవ్వాలి. 4. నింద-స్తుతిలో సమానముగా ఉండాలి.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఇప్పుడిది వినాశన సమయము, అందుకే ఎటువంటి పాప కర్మలు చేయకూడదు. తమ కళ్యాణము కోసం పురుషార్థము చేయాలి. చాలా మధురముగా తయారవ్వాలి. క్రోధాన్ని విడిచిపెట్టాలి.
2. తండ్రి నుండి పూర్తి వారసత్వాన్ని తీసుకోవాలనే కోరికను పెట్టుకోవాలి. అడుగడుగులోనూ తండ్రి సలహాను తీసుకోవాలి. తండ్రి సమానముగా దుఃఖహర్త-సుఖకర్తగా అవ్వాలి.

వరదానము:- తమ భాగ్యము మరియు భాగ్యవిధాత యొక్క స్మృతి ద్వారా అన్ని చిక్కుల నుండి ముక్తులుగా ఉండే మాస్టర్ రచయిత భవ

సదా వాహ్ నా భాగ్యము మరియు వాహ్ భాగ్యవిధాత! మనసు యొక్క ఈ సూక్ష్మ శబ్దాన్ని వింటూ ఉండండి మరియు సంతోషములో నాట్యము చేస్తూ ఉండండి. తెలుసుకోవలసినది తెలుసుకున్నాను, పొందాల్సినది పొందేసాను - ఈ అనుభవాలలో ఉన్నట్లయితే అన్ని చిక్కుల నుండి ముక్తులైపోతారు. ఇప్పుడిది చిక్కులలో ఉన్న ఆత్మలను బయటకి తీసే సమయము, అందుకే - నేను మాస్టర్ సర్వశక్తివంతుడిని, మాస్టర్ రచయితను - ఈ స్మృతితో బాల్యము యొక్క చిన్న-చిన్న విషయాలలో సమయాన్ని పోగొట్టుకోకండి.

స్లోగన్:- కమలాసనధారులే మాయ ఆకర్షణ నుండి అతీతముగా ఉంటారు, తండ్రి స్నేహములో ప్రియముగా ఉంటారు, శ్రేష్ఠ కర్మయోగులుగా ఉంటారు.

అవ్యక్త ప్రేరణలు

బ్రహ్మాబాబా సమానముగా సంపన్న మరియు సంపూర్ణ స్థితిని అనుభవము చేయండి

పురుషార్థములో సరళత, బ్రహ్మాబాబా సమానముగా ఉపరామము మరియు సాక్షీద్రష్టా సంస్కారాలు, ఇవే సంపూర్ణ స్థితికి గుర్తులు లేక లక్షణాలు. ఇప్పుడు ఈ సంస్కారాలలో సమానతను తీసుకురావాలి. వీటి ద్వారానే సర్వుల హృదయాలలో విజయులుగా అవుతారు, ఎవరైతే సంగమములో సర్వుల హృదయాలలో విజయులుగా అవుతారో వారే భవిష్యత్తులో విశ్వ మహారాజులుగా అవుతారు.

"మధురమైన పిల్లలూ - సేవతో పాటు స్మృతియాత్రను కూడా చేస్తూ ఉండాలి, ఈ ఆత్మిక యాత్రలో ఎప్పుడూ చల్లబడకూడదు"

ప్రశ్న:- పిల్లల మనసు ఒకవేళ ఆత్మిక సేవలో నిమగ్నమవ్వకపోతే, దానికి కారణమేమిటి?

జవాబు:- ఒకవేళ ఆత్మిక సేవలో మనసు నిమగ్నమవ్వకపోతే తప్పకుండా దేహాభిమానము యొక్క గ్రహచారము ఉన్నట్లు. నడుస్తూ-నడుస్తూ దేహాభిమానము కారణముగా ఎప్పుడైతే పరస్పరములో అలుగుతారో, అప్పుడు సేవను వదిలేస్తారు. ఒకరి ముఖాన్ని ఒకరు చూడగానే సేవా ఆలోచనలు పోతాయి. అందుకే బాబా అంటారు, ఈ గ్రహచారము నుండి సంభాళించుకోండి.

పాట:- మా తీర్థము అతీతమైనది...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. భగవంతుని ఆజ్ఞలను ఎప్పుడూ ఉల్లంఘించకూడదు. అనంతమైన సేవలో సుపుత్రులైన పిల్లలుగా అయి సహాయకులుగా అవ్వాలి.
2. జ్ఞాన ధనము యొక్క గుప్తమైన సంతోషముతో బుద్ధిని నిండుగా ఉంచుకోవాలి. పరస్పరములో ఎప్పుడూ అలగకూడదు.

వరదానము:- ప్రతి అడుగు ఆజ్ఞపై నడుస్తూ మాయను బలిహారం చేయించే సహజయోగీ భవ

ఏ పిల్లలైతే ప్రతి అడుగు ఆజ్ఞపై నడుస్తారో, వారి ఎదురుగా మొత్తం విశ్వం బలిహారమవుతుంది, దానితో పాటు మాయ కూడా తన వంశ సహితముగా బలిహారమైపోతుంది. మొదట మీరు తండ్రిపై బలిహారమైనట్లయితే మాయ మీపై బలిహారమవుతుంది మరియు మీరు మీ శ్రేష్ఠ స్వమానములో ఉంటూ ప్రతి ఆజ్ఞపై నడుస్తూ ఉన్నట్లయితే జన్మజన్మల కష్టము నుండి విడుదలవుతారు. ఇప్పుడు సహజయోగులుగా ఉంటారు మరియు భవిష్యత్తులో సహజమైన జీవితముంటుంది. ఇటువంటి సహజమైన జీవితాన్ని తయారుచేసుకోండి.

స్లోగన్:- స్వయం యొక్క పరివర్తన ద్వారా ఇతర ఆత్మలను పరివర్తన చేయడమే ప్రాణదానము ఇవ్వడము.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

<u>బ్రహ్మాబాబా సమానముగా సంపన్న మరియు సంపూర్ణ స్థితిని అనుభవము చేయండి</u>

సంకల్పము చేయగానే ఏ స్థితిలో స్థితులవ్వాలనుకున్నారో ఆ స్థితిలో స్థితులైపోవాలి - ఇదే బాబా సమానమైన సంపూర్ణ అవస్థ మరియు కర్మాతీత అంతిమ స్టేజ్. ఎంతగా సంపూర్ణ అవస్థకు సమీపముగా ఉంటారో అనగా బాబాకు సమీపముగా ఉంటారో, దాని అనుసారముగానే భవిష్య ప్రారబ్ధములో కూడా రాజ్య అధికారులుగా ఉంటారు. ఎంతగా నషా ఉంటుందో అంతగా మీ కర్మాతీత అవస్థకు గుర్తులు సమీపముగా కనిపిస్తాయి.

"మధురమైన పిల్లలూ - విచార సాగర మంథనము చేసి సేవకు సంబంధించిన రకరకాల యుక్తులను తీయండి, వాటి ద్వారా అందరికీ తండ్రి పరిచయము లభించాలి"

ప్రశ్న:- తండ్రి ప్రతి బిడ్డకు ఉన్నత భాగ్యాన్ని తయారుచేసుకునేందుకు ఏ యుక్తిని తెలియజేస్తారు?

జవాబు:- తమ ఉన్నత భాగ్యాన్ని తయారుచేసుకోవాలంటే - లోపల నుండి అన్ని ఛీ-ఛీ, చెడు అలవాట్లను తొలగించండి. అబద్ధాలు చెప్పడము, కోపగించుకోవడము, ఇవి చాలా చెడ్డ అలవాట్లు. సేవ పట్ల అభిరుచి పెట్టుకోండి. తండ్రి ఎలాగైతే నిరహంకారిగా అయ్యి సేవ చేస్తారో, అలా ఎంత వీలైతే అంత ఇతరుల కళ్యాణార్థము ఆత్మిక సేవలో బిజీగా ఉండండి.

పాట:- నీ దారిలోనే మరణించాలి...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఏ పని కూడా నియమవిరుద్ధముగా చేయకూడదు. చాలా-చాలా నిరహంకారులుగా, నిర్మోహులుగా ఉండాలి. ఎంత వీలైతే అంత ప్రతి పనిని తమ చేతులతోనే చేసుకోవాలి. యజ్ఞ సేవను చాలా సంతోషముగా చేయాలి.
2. చదువులో ఎప్పుడూ సాకులు చెప్పకూడదు. అనారోగ్య సమయములో కూడా తప్పకుండా చదువుకోవాలి. ఉల్లాసముగా ఉండేందుకు సేవ పట్ల అభిరుచి పెట్టుకోవాలి.

వరదానము:- సదా స్వమానములో స్థితులై నిర్మాన స్థితి ద్వారా సర్వులకు గౌరవాన్ని ఇచ్చే గౌరవనీయులుగా, పూజ్యనీయులుగా కండి

తండ్రి మహిమనే మీ స్వమానము, స్వమానములో స్థితులై ఉన్నట్లయితే నిర్మానులుగా అవుతారు, అప్పుడు సర్వుల నుండి స్వతహాగానే గౌరవము లభిస్తూ ఉంటుంది. గౌరవమనేది అడిగితే లభించదు, కానీ గౌరవమనేది ఇవ్వడము ద్వారా, స్వమానములో స్థితులై ఉండడము ద్వారా, గౌరవాన్ని త్యాగము చేయడము ద్వారా సర్వులకు గౌరవనీయులుగా మరియు పూజ్యనీయులుగా అయ్యే భాగ్యము ప్రాప్తిస్తుంది ఎందుకంటే గౌరవమివ్వడము అంటే ఇవ్వడము కాదు, తీసుకోవడము.

స్లోగన్:- అన్నీ తెలిసినవారిగా అవ్వడముతో పాటు చేసేవారిగా అయి అసమర్థ ఆత్మలకు అనుభూతి అనే ప్రసాదాన్ని పంచుతూ వెళ్ళండి.

అవ్యక్త ప్రేరణలు

బ్రహ్మాబాబా సమానముగా సంపన్న మరియు సంపూర్ణ స్థితిని అనుభవము చేయండి

దేహము, సంబంధాలు, వైభవాలు... ఇటువంటి ఏ బంధనము కూడా తనవైపుకు ఆకర్షితము చేయకూడదు, ఇటువంటి స్వతంత్ర ఆత్మయే బాబా సమానమైన కర్మాతీత స్థితిని మరియు సంపన్న స్థితిని అనుభవము చేస్తుంది. దీని కోసం ఈ ప్రాక్టీస్ చేయండి - ఇప్పుడిప్పుడే కర్మయోగి, ఇప్పుడిప్పుడే కర్మాతీత స్టేజ్. ఏ కర్మ కూడా తన బంధనములో బంధించకూడదు.

22-11-26 ప్రాతఃమురళి ఓంశాంతి "అవ్యక్తబాప్‌దాదా" రివైజ్-03-04-2012 మధువనం

"నాది అన్న దానిని నీది లోకి పరివర్తన చేసి నిశ్చింత చక్రవర్తులుగా అవ్వండి,
బాబా ప్రేమలో మరియు సేవలో మనసును ఎంతగా బిజీగా పెట్టుకోండంటే
వ్యర్థము రావడానికి అవకాశము ఉండకూడదు"

- ఈ రోజు బాప్‌దాదా నలువైపులా ఉన్న తమ నిశ్చింత చక్రవర్తులను చూస్తున్నారు. ప్రతి బిడ్డ ఉదయము నుండే మేలుకుని నిశ్చింత స్థితిలో స్థితులై ప్రతి కర్మను చేస్తారు. మీరందరూ బాబాకు చింతను ఇచ్చి నషాను తీసుకున్నారు. రాత్రింబవళ్ళు ఏ విషయములోనూ చింత లేదు, నషా ఉంది.
- ఈ నిశ్చింత జీవితము యొక్క విధి చాలా సహజమైనది – హద్దు యొక్క 'నాది–నాది' అన్నది ఏదైతే ఉందో, దానిని 'నీది' లోకి పరివర్తన చేసారు. నాదిని నీదిలోకి పరివర్తన చేసినట్లయితే జీవితము ఎంత సంతోషముగా అయిపోతుంది.
- చింతల జీవితానికి ఆధారము వ్యర్థ సంకల్పాలు. బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు – ప్రతి బిడ్డ వ్యర్థాన్ని నాదికి నీదిలోకి పరివర్తన చేయాలి, అప్పుడు బాబా స్వయమే దానిని భస్మము చేసేస్తారు.
- మీరందరూ విశ్వములోని దుఃఖిత ఆత్మలకు శక్తిశాలి వృత్తి ద్వారా సుఖ–శాంతుల కిరణాలను ఇవ్వాలి. ఇందులోనే మీ మనసును బిజీగా పెట్టుకోవాలి.
- రెండు విషయాల పట్ల అటెన్షన్ పెట్టాలి, ఒకటి సంకల్పాలు, రెండు సమయము. ఈ సంగమ సమయములోని ఒక్కొక్క నిమిషము యొక్క కనెక్షన్ 21 జన్మలతో ఉంది. సమయాన్ని మరియు సంకల్పాలను సఫలం చేసుకోవలసిందే. అవి వ్యర్థంగా పోకూడదు.

వరదానము:- సేవా స్టేజి పై ఇముడ్చుకునే శక్తి ద్వారా సఫలతా మూర్తులుగా అయ్యే
మాస్టర్ సాగర్ భవ

ఎప్పుడైతే సేవా స్టేజి పైకి వస్తారో, అప్పుడు అనేక రకాల విషయాలు ఎదురుగా వస్తాయి, ఆ విషయాలను స్వయంలో ఇముడ్చుకున్నట్లయితే సఫలతామూర్తులుగా అయిపోతారు. ఇముడ్చుకోవడం అనగా సంకల్పం రూపంలో కూడా ఎవరి వ్యక్త విషయాలు లేక భావాలు అంశమాత్రం కూడా ఇమిడి ఉండకూడదు. అకళ్యాణకారీ మాటలను కళ్యాణ భావనలోకి ఎలా పరివర్తన చేయండంటే, అసలు అకళ్యాణకారి మాటలు లేనే లేవు అన్నట్లుగా ఉండాలి. అవగుణాన్ని గుణంలోకి, నిందను స్తుతిలోకి పరివర్తన చేయండి, అప్పుడు మాస్టర్ సాగరులని అంటారు.

స్లోగన్:- విస్తారాన్ని చూడకుండా సారాన్ని చూసే
మరియు దానిని స్వయములో ఇముడ్చుకునేవారే తీవ్ర పురుషార్థులు.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

<u>బ్రహ్మాబాబా సమానముగా సంపన్న మరియు సంపూర్ణ స్థితిని అనుభవము చేయండి</u>

మీ రచన అయిన తాబేలు సెకండులో అన్ని అంగాలను లోపలకు ఇముడ్చేసుకుంటుంది. ఇముడ్చుకునే శక్తి రచనలో కూడా ఉంది. మాస్టర్ రచయితలైన మీరు ఇముడ్చుకునే శక్తి ఆధారముతో సెకండులో సర్వ సంకల్పాలను ఇముడ్చుకుని ఒక్క సంకల్పములో సెకండులో స్థితులైపోండి. ఎప్పుడైతే సర్వ కర్మేంద్రియాల కర్మల స్మృతి నుండి అతీతమై ఒకటే ఆత్మిక స్వరూపంలో స్థితులవుతారో, అప్పుడు కర్మాతీత స్థితి అనగా సంపన్న స్థితి అనుభవమవుతుంది.